# జిహెచ్ఎంసిపరిధిలో అంతా అప్రమత్తం

**రాజ్‌భవన్ రోడ్డులో వాటర్ హార్వెస్టింగ్ పనులు పరిశీలన... కమిషనర్ అమ్రపాలి**

**పంజగుట్ట, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త):** భారీ వర్షాలకు తలెత్తే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి జీహెచ్ఎంసీ సిద్ధంగా ఉందని, తమ సిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుని ముందు కెళుతున్నారని గ్రేటర్ కమిషనర్ అమ్రపాలి తెలిపారు. ఆదివారం రాజ్‌భవన్ రోడ్డులోని లేక్‌వ్యూ అతిథిగృహంవద్ద జీహెచ్ఎంసీ నిర్మిస్తున్న రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ పంప్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం 141 చోట్ల వాటర్ లాగింగ్ ఉంటే వచ్చే సంవత్సరం నాటికి వాటిని 50కి తగ్గించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వివరించారు. వాటర్ లాగింగ్ ఉన్నచోట్ల మోటార్ల సాయంతో ఎప్పటికపుడు నీటిని తొలగించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయడమే కాకుండా ఫలితాలు వచ్చేవరకు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. నగరంలో ప్రయోగాత్మకంగా వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌లను నిర్మిస్తున్నామని, ఒక్కో సంపులో కనీసంపది లక్షల నీరు నిలిచేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. వర్షం పూర్తిగా తగ్గిన తర్వాత ఆ నీటిని కాల్వలలోకి వదలడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. రానున్న నాలుగైదు వారాలలో కనీసం నాలుగు పంపులు అందుబాటులోకి వచ్చేఅవకాశం ఉందన్నారు. తరచుగా కంట్రోల్‌రూమ్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. హుసేన్‌సాగర్ నీటిని కిందికి వదులుతున్నామని ఆమె తెలిపారు. అంతేగాకుండా జీహెచ్ఎంసీ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు శెలవులు రద్దు చేశామని, వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు నిరంతరం తమ సిబ్బంది పని చేస్తారని వివరించారు. ఎవరికి ఏ సహాయం కావాలన్నా కంట్రోల్ రూమ్‌కు సంప్రదిస్తే తమ సిబ్బంది హాజరై తక్షణమే సమస్య పరిష్కారన అయ్యేవిధంగా చూస్తారని కమిషనర్ వెల్లడించారు.



# హైదరాబాద్ వార్త

# ఎడతెరిపి లేని వర్షం...స్తంభించిన జనజీవనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. నగరంలోని అనేక ప్రాంతాల్లో జోరుగా వర్షాలు పడుతున్నాయి. శనివారం ఉదయం నుంచి ఆగకుండా వర్షం పడుతుంది. దీంతోనగరంలోని పలుకాలనీల్లోకి వరద నీరు వచ్చి చేరింది. అలాగే రోడ్లన్నీ జలమయం కావడంతో ఆఫీసులకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.సికింద్రాబాద్, బోయినపల్లి, అల్వాల్, తిరుమలగిరి, చిలుకలగూడ, మారేడ్‌పల్లి, ప్యాట్నీ, పార్యడైజ్, బేగంపేట్,బొల్లారం, జవహర్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, కూకట్‌పల్లి, కొండాపూర్, కొంపల్లి హైదర్‌నగర్, అల్విన్‌కాలనీ, మెహదీపట్నం, నాంపల్లి, మలక్‌పేట్, దిల్‌షుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, బిఎన్‌రెడ్డి, ఉప్పల్, ఈసిఐఎల్, సరూర్‌నగర్, సైదాబాద్, చంపాపేట్, మలక్‌పేట్‌లలో భారీ వర్షం పడింది. అలాగే జంటజలాశయాలు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌కు భారీగా వర్షపునీరు వచ్చి చేరుతుంది. మూసినదికి వరద పోటెత్తింది. మూసారంబాగ్ బ్రిడ్జి తాకుతూ వరదనీరు ప్రవహిస్తుంది. హుస్సేన్‌సాగర్‌లోకి పెద్దఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు గేట్లుఎత్తినీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద పరిస్థితిపై జిహెచ్ఎంసి, మున్సిపల్ సిబ్బం దిని అప్రమత్తం చేశారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని కమిషనర్ అమ్రపాలి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు టోల్‌ఫ్రీనంబర్లు ఏర్పాటు చేశారు.

**59 పునరావాస కేంద్రాలు..**

భారీ వర్షసూచనలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అధికారులు అప్రమత్తం చేశారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ , వాటర్‌వర్క్స్ ,డిఆర్ఎఫ్ ,ఎన్డీఆర్ఎఫ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్లు ప్రాంతాల వారికోసం హైదరాబాద్‌లో 59 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని మేయర్‌గద్వాల్ విజయలక్ష్మీ జిహెచ్ఎంసి అధికారులను కోరారు.

**నేడు విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు,రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు విధిగా ఈఆదేశాలను పాటించాలని కలెక్టర్ సూచించారు. భారీ వార్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం జరిగిందని పేర్కొన్నారు.







అడ్డగుట్ట ప్రాంతాల్లో నేలకొరిగిన భారీ వృక్షాలు

## భారీ వర్షాలకు నేలకొరిగిన వృక్షాలు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా కురుసస్తున్న బారీ వర్షాలతో సికింద్రాబాద్,కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలు జలమయమైయ్యావి. బారీ వర్షాలతో అనేక చోట్ల చెట్లు ప్రధాన రోడ్లకు అడ్డంగా కూలడంతో రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కంటోన్మెంట్ బోయిన్‌పల్లి జయనగర్‌లో బారీ వక్షం నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి వెంటనే బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చారు. సిబ్బంది రంగంలోకి దిగి రోడ్డుకు అడ్డంగా ఉన్న కూలిన చెట్లను తొలగించారు. అదే విధంగా మారేడ్‌పల్లి మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, అడ్డగుట్ట ప్రధాన రోడు మార్గంలో బారీ వృక్షాలు కూలడంతో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్లు సుభాష్‌రావ్, సమ్మయ్యలు అప్రమత్తమై డిఆర్.ఎఫ్ టీమ్‌ల సహాయంతో చర్యలు చేపట్టారు.

**దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో...**



గండిమైసమ్మ-మియాపూర్ రోడ్డుపై పడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

**దుండిగల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా వర్షం పడుతుండడంతో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు రహాదారులపై చెట్లు, కొమ్ములు విరిగిపడ్డాయి. దీంతో తీవ్ర విద్యుత్ అంతరాయం, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల రహాదారులపై వరద నిల్వ నిలిచిపోయింది. తెల్లవారుజాము నుండే మున్సిపల్ కమీషనర్ సత్యనారాయణరావు తన సిబ్బందితో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. విద్యుత్, పోలీస్ విభాగాలను సమన్వయం పరుస్తూ రహాదారులపై నిలిచిపోయిన వరద నీటిని దారి మళ్ళించారు. రహాదారులపై విరిగిన పడిన చెట్లు, కొమ్మలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు. ఏఈ సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్‌శాఖ సిబ్బంది తెగిపడిన విద్యుత్ తీగలు, జంపర్లు, తదితర మరమ్మత్తులలో నిమగ్నమైయ్యారు. కాగా మల్లంపేట కత్వ చెరువు నాలాను పూరుకుపోవడంతో వరద నీరు బయటకు పోటేత్తింది. విషయం తెలుసుకున్న కమీషనర్ భారీ ప్రోక్లెయినర్ సహాయంతో వరద నీరు నేరుగా చెరువులోకి చేరే విధంగా నాలాను పునరుద్దరించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు వర్షాలు ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంటున్న నేపథ్యంలో మున్సిపల్‌వాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరంమైతే తప్ప బయటకు రావద్దన్నారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారన్నారు.

భారీ వర్షాల కారణంగా బాచుపల్లి నుంచి గండి మైసమ్మ రహాదారిపై నిలిచిన

**మణికొండ పంచవటి కాలనీలో...**

**నార్సింగి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** శని, ఆది రెండు రోజులు కురిసిన భారీ వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నాలాలు, మ్యాన్‌హోళ్లు పొంగిపొర్లాయి. రోడ్లన్నీ రహదారులుగా మారాయి. పలు కాలనీల్లో రోడ్డుపైనే చెట్లు కూలిపోయాయి. కరెంటు వైర్లు తెగిపడ్డాయి. మణికొండ పంచవటి కాలనీలో చెట్ల వైర్లకు కరెంటు వైర్లు తగిలి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. అదృష్టవశాత్తు అటుగా ఎవరూ వెళ్లకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. మరద నీరు వెళ్లేందుకు అక్కడక్కడ మ్యాన్‌హోళ్లు తెరిచిన శానిటేషన్ సిబ్బంది నీరంతా వెళ్లిపోయేంత వరకు అక్కడే ఉండి ప్రమాదాలు జరుగకుండా వర్షంలోనే విధులు నిర్వహించి, ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావడానికి భయపడిపోయారు. అక్కడక్కడా కొంత మంది నిత్యవసర సరుకుల కోసం రోడ్లపైకి వచ్చినా పూర్తి జాగ్రత్తలు పాటిస్తూ ఇళ్లకు చేరుకున్నారు. గండిపేట మండలంలోని బండ్లగూడ, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లు శరత్‌చంద్ర, కృష్ణమోహన్‌రెడ్డి, ప్రదీప్ కుమార్‌లు తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు వరద నీటి పరిస్థితిని సమీక్షించారు. పలు ప్రాంతాలలో శిథిలావస్థకు చేరుకున్న గోడలను తొలగించారు. ఆదివారం సాయంత్రం వర్షం కొంతతెరపి ఇవ్వడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అల్పపీడన ప్రభావంతో ఇంకావర్షాలు కురుస్తాయని ప్రసార సాధనాల్లో హెచ్చరికలు వస్తుండడంతో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించారు. వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు కానీ, ప్రజలు కొంత అసౌకర్యాలకు గురయ్యారు.

## కొంపల్లిలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కొంపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఆదివారం నుండి మరో రెండు రోజుల పాటు పట్టణంలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున అత్యవసం అయితే తప్ప ఎవ్వరూ బయటకురావద్దని అధికారులు తెలిపారు. అత్యవసరమైన ఎడల కింద ఇచ్చిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కి ఫోన్ చేయగలరని సూచించారు. మున్సిపల్ సిబ్బంది మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు. కొంపల్లి ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ నెంబర్ 7997994231లో సంప్రదించాలని సూచించారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**నిజాంపేట్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ 33వ డివిజన్ పరిధిలోని ఇంద్రన్న కాలనీలో పట్టణ ప్రణాళిక ఆధ్వర్యంలో కొత్తగా నిర్మిస్తున్న 9 అక్రమ నిర్మాణ ఇళ్లను కూల్చడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తప్పనిసరిగా కూల్చివేతలు చేపడతామన్నారు. అనుమతుల ప్రకారం భవనాలను నిర్మించుకోవాలని నిర్మాణదారులకు సూచించారు. అనుమతులకు మించి నిర్మాణాన్ని చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. ఆ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక సిబ్బంది పాల్గొన్నారు.

**కూల్చివేతలపై మండిపడ్డ స్థానికులు..**

ఈ అకాల కూల్చివేతలను సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు గరీబోళ్లు ఉన్న ప్రాంతంలో నిర్మాణాలను కూల్చడం అమానుషమని ప్రగతి నగర్ నిజాంపేట, బాచుపల్లి ఏరియాలలో ఎన్నో అక్రమ నిర్మాణాలు ఉన్నా వాటి జోలికి పోకుండా కేవలం గరీబోళ్లు నిర్మిస్తున్న నిర్మాణాన్ని కూల్చడం ఏంటని అధికారులను ప్రశ్నించారు. కూల్చివేతలు జరిపిన మా కాలనీ ఎదురుగానే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని మీడియా వారు వార్తలు పెడుతున్నా వారి జోలికి మాత్రం పోవడంలేదన్నారు. అక్కడ ఉన్నవారు కాబట్టే అక్కడి నిర్మాణాల జోలికి వెళ్లడానికి భయపడుతున్నారన్నారు. అధికారులకు గరీబోళ్లకు ఒక న్యాయమా ఉన్నోళ్లకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.



హుస్సేన్‌సాగర్‌లో దిగువకు పారుతున్న వరద నీరు

## నిండు కుండలా హుస్సేన్‌సాగర్

**నాలుగు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల**

**మూసి పరివాహన ప్రాంత ప్రజలను అలెర్ట్ చేసిన యంత్రాంగం**

**హైదరాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో హుస్సేన్‌సాగర్‌లోకి భారీగా వరదనీరు వచ్చిచేరింది. దీంతో హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. బుల్కపూర్, కూకట్‌పల్లి ,బంజారా,పికెట్ నాలాల నుంచి పెద్దఎత్తున వరదనీరు వస్తుండటంతో నీటిమట్టం పెరిగి హుస్సేన్‌సాగర్‌లో నీటిమట్టం అంతకంతకూ పెరుగుతుంది. దాదాపు ఎఫ్‌టిఎల్‌కు చేరుకోవడంతో అధికారులు నాలుగుగేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. హుస్సేన్‌సారగ్‌లో వరదనీరు పరిస్థితిని జిహెచ్ఎంసి అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోక్ కూడా హుస్సేన్‌సాగర్‌లో నీటిమట్టంపై ఎప్పటికప్పుడు అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. సాగర్ నుంచి నీరును విడుదల చేయడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. 24గంటలపాటు నీటివనరులపై నిఘా పెట్టాలని దానకిశోర్ సూచించారు. చెరువుల పరిధిలో ఉన్నలోతట్టు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## ఫిలింనగర్‌లో అగ్ని ప్రమాదం

**సకాలంలో మంటలు ఆర్పడంతో తప్పిన పెను ప్రమాదం..**

**పంజగుట్ట, సెప్టెంబరు 1 (ప్రభాతవార్త):** ఫిలింనగర్‌లో ఆదివారం వేకువ జామున ఓ ఫ్లాట్లలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఫిలింనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్ రోడ్డునంబర్2 ఓ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం వేకువజామున మంటలు రావడాన్ని స్థానికులు గుర్తించారు. పెద్ద ఎత్తున పొగలు వస్తుండడంతో ఏం జరుగుతుందో అర్ధంకాక స్థానికులు పోలీసులకు, ఫైర్‌సిబ్బందికి సమాచారం అందించారు. ఇంత జరుగుతున్నా అపార్ట్‌మెంట్‌లో వేరే రూంలో నిద్రిస్తున్న వారికి ఈ విషయం తెలియలేదు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కానీ అప్పటికే రూమ్ మొత్తం దగ్ధమైపోయింది. మంటలు రేగిన సమయంలో ఇంట్లోవారు పక్కరూంలో నిద్రిస్తుండడంతో పెను ప్రమాదం తప్పిందని ఫైర్ సిబ్బంది తెలిపారు. ఇంట్లో విలువైన వస్తువులు దగ్ధమైనట్లు యజమాని రామకృష్ణ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు స్థానికులు వెంటనే విషయం తెలుసుకుని వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేయడం, ఫైర్ సిబ్బంది సమయానికి వచ్చి మంటలను ఆర్పేయడంతో మంటలు పూర్తిగా పక్క ఫ్లాట్లకు అంటుకోలేదని, లేకుండా పెద్ద ఎత్తున ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. వేకువ జామున సంఘటన జరగడంతో ఇళ్ళలో నిద్రిస్తున్న వారు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. ఓ వైపు జోరు వాన మరోవైపు దట్టమైన పొగ రావడంతో ఏం జరుగుతుందో అర్ధంకాక నివాశితులు భయకంపితులయ్యారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయమై అధికారులు ఆరా తీస్తున్నారు.

### ముగిసిన హరికథ మహోత్సవాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 1,ప్రభాతవార్త:** ఆదిభట్ల శ్రీకళాపీఠం ఆధ్వర్యంలో ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి సందర్భంగా ఆదిభట్ల కళాపీఠం 13వ వార్షికోత్సవం మూడురోజులపాటు ఘనంగా నిర్వహించారు. పంజాగుట్ట టోపాస్ భవనం ప్రముఖ సినీనటి ఆదిభట్ల కళాపీఠం అధ్యక్షురాలు కరాటే కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ప్రముఖ హరికథ భాగవతారని విన్నకోట రామకుమారిని హరికథ సుధానిధి బిరుదుతో సత్కరించడం జరిగింది. ముందుగా కెవి బ్రహ్మానందం సంకీర్తన గానం చేయగా వారిని నాదసుధాకర బిరుదుతో సత్కరించడం జరిగింది. అనంతరం విన్నకోట రామకుమారి సీతా కళ్యాణం హరికథ గానం చేశారు. ఈకార్యక్రమంలో ప్రముఖ అధ్యాత్మికవేత్త రాధా మనోహర్ స్వామి, ప్రముఖ దర్శకులు బుర్ర సాయిమాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అతిథులను సన్మానిస్తున్న కరాటే కళ్యాణి తదితరులు

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మృదుల

**5న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న మృదుల**

**బేగంపేట, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ నందవరం మృదుల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఉన్నత విద్యాసంస్థలు,పాలిటెక్నిక్ కళాశాలల నుంచి జాతీయంగా 16మందిని ఎంపికచేసారు. వీరిలో తెలంగాణా నుంచి మృదుల ఎంపికయ్యారు. ఈ నెల 5వ తేదీన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా మృదుల అవార్డును అందుకోనున్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన మృదులను ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి,అధ్యాపక సిబ్బంది అభినందించారు.

### నేడు ఒయూ పరిధిలోని అన్ని పరీక్షలు వాయిదా

**తార్నాక, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు (సోమవారం) జరుగనున్న అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తిరిగి పరీక్షలను టైమ్ టేబుల్‌ప్రకారం ఈనెల 3నుంచి యదావిధిగా కొనసాగుతాయని చెప్పారు. వాయిదావేసిన పరీక్షల షెడ్యూల్‌ను తరువాత తెలియజేస్తామన్నారు.

### వర్షాలతో రోడ్డుపై నీరు.. భారీగా ట్రాఫిక్ జాం..

**కొంపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** భారీ వర్షాల కారణంగా బాచుపల్లి నుంచి గండిమైసమ్మ రహదారిపై అంగర రెస్టారెంట్ వద్ద గండి మైసమ్మ వైపు నీరు నిలిచింది. నీటి ఎద్దడి కారణంగా ట్రాఫిక్ భారీగా నిలిచిపోయి వాహనాలన్నీ రోడ్డుపైనే నిలిచిపోయాయి. నీటి ఎద్దడిని తొలగించేందుకు రోడ్డును తవ్వి వర్షపు నీటి ప్రవాహానికి కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేసి ఆ పైప్‌లైన్‌ను భైరం చెరువు, బాచుపల్లికి అనుసంధానం చేసినట్లు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ప్రశాంత్ తెలిపారు.

### సింగరేణి కాలనీలో భార్యను హత్య చేసిన భర్త

సైదాబాద్. సెప్టెంబరు 1 ప్రభాతవార్త: అక్రమ సంబంధాన్ని ప్రశ్నించిందన్న కోపంతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నల్గొండ జిల్లా గాన్సీరామ్ తండకు చెందిన రమావత్ కిషన్(47), దస్లీ(40)లు దంపతులు. ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న కిషన్‌కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉంది. శనివారం రాత్రి కిషన్ కల్లు ఇంటికి తేవడంతో దంపతులిద్దరు కలిసి కల్లు తాగారు. కల్లు తాగిన మత్తులో మార్వాడి దుకాణంలోని బంగారంతో పాటు ఇతర విషయాల గురించి ఇద్దరు గొడవ పడ్డారు. కాసేపటి తర్వాత దస్లీ నిద్రమత్తులోకి జారుకోవడంతో ఇదే అదనుగా భావించిన కిషన్ ఆమె ముఖంపై దిండును ఉంచి గట్టిగా వత్తిపట్టి ఊపిరాడకుండా చేసి హత్యకు పాల్పడ్డాడు. దస్లీ కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయకు కలిసిన బిజెపి నేత శ్రీనివాస్ తదితరులు

### హర్యాన గవర్నర్‌కు కలిసిన పి.ఎల్.శ్రీనివాస్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** బిజెపి నేత పి.ఎల్. శ్రీనివాస్ ఆదివారం హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.

### ఉప్పల్ ప్రధాన రహదారిలో మరోసారి కుంగిన రోడ్డు

**తాత్కాలిక మరమ్మతులు : కారిడార్ వెంట ఇదే తంతు**

**ఉప్పల్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రధాన రహదారిలోని ఎలివేటెడ్ కారిడార్ నిర్మించిన రహదారిలో రోడ్డు కుంగిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పలు చోట్ల కుంగిపోతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.ఉప్పల్ ప్రధాన రహదారిలో ఉప్పల్ నుంచి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ రోడ్డు వెంట కారిడార్ పిల్లర్లు వేసిన సమయంలో మట్టి సరిగ్గా పూడ్చకపోవడంతో పలు చోట్ల రోడ్డు కుంగిపోతుంది. గత నెల రోజుల క్రితం ఇదే రోజుల్లో రోడ్డు కుంగి ఒక కారు అందులో పడిపోయిన విషయం తెలిసిందే. అయితే తిరిగి ఆదివారం ఉదయం కారిడార్ పిల్లర్ల పక్కన రోడ్డు కుంగిపోయింది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టారు. డిసి అంజనేయులు ఆధ్వర్యంలో మున్సిపల్‌ఇంజనీర్ ఎల్.నాగేందర్ రోడ్డు వెంట మరమ్మతులు చేపట్టారు. తాత్కాలికంగా మట్టి వేసి పూడ్చివేశారు. గతంలో ప్రధాన రహదారిలో ఉన్న మంచినీటి పైప్‌లైన్ పూర్తిగా తొలగించకుండా పూడ్చివేయడం వల్లే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు పూర్తి స్థాయిలో సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



ఉప్పల్ ప్రధాన రహదారిలో కుంగి పోయిన ప్రధాన రహదారి

# జంట జలాశయాలలోకి స్వల్పంగా చేరిన కొత్తనీరు

**నార్సింగి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** హైదరాబాద్ మహనగరానికి దశాబ్దాల నుంచి తాగునీటిని సరఫరాచేస్తున్న జంట జలాశయాలైన గండిపేట్, హిమాయత్ సాగర్‌లలోకి స్వల్పంగా కొత్తనీరువచ్చి చేరింది. బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ధ్రోణి వల్ల 2 రోజులుగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురిసినా జంట జలాశయాలలోకి ఆశించిన వరదనీరు రాకపోవడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. జలాశయాలలోకి వరద నీరును తీసుకొచ్చే వాగులు,కాలువలు కబ్జాలకు గురవడం, నిర్మాణదారులు వరదనీరు వీటిల్లోకి రాకుండా దారి మళ్లించడం వల్లనే వరద నీరు రాలేదన్న అభిప్రాయం వినిపిస్తుంది.ప్రస్తుతం గండిపేట చెరువులోకి భారీగా వరద నీటిని తీసుకు వస్తున్న శంకర్‌పల్లి వాగు 8.ఫీట్లు వస్తుందని, ఇది ఇలాగే కొనసాగితే నాలుగు రోజుల్లో గండిపేట మొత్తం నిండుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే హిమాయత్ సాగర్‌లోకి వరద నీటిని తీసుకు వస్తున్న వెంకటాపూర్ వాగు పెద్ద మొత్తం లో వస్తుందని జలమండలి కార్మికులు వివరించారు. రెండు రోజులు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు గండిపేట జలాశయంలోకి 2.3.ఫీట్ల కొత్త నీరు వచ్చి చేరింది. హిమాయత్ సాగర్‌లోకి 2.5.కొత్త నీరు వచ్చి చేరింది. గండిపేటలోకి ఆదివారం 6వేల క్యూసెక్కుల నీరు, హిమాయత్ సాగర్‌లోకి 3వేల క్యూసెక్కుల కొత్త నీరు వస్తున్నట్లు జల మండలి డిజిఎంలు నరహరి, సుదర్శన్‌గౌడ్ తెలిపారు.

**మరింత వేగంగా "హైడ్రా" పని చేయాలి**

చెరువులు, కుంటలు, వాగులు, నాలాలు, జలాశయాల పరిరక్షణకు ఏర్పడిన "హైడ్రా"కు మరిన్ని అధికారాలు కట్టబెట్టాలని, మరింత వేగంగా పనిచేసే అవకాశంను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. సర స్సుల నగరం అయిన హైదరాబాద్‌లో ఇప్పుడు 2.వేల అడుగుల లోతులో బోర్లు వేస్తున్న నీరు రాకపోవడానికి ప్రధాన కారణంగా వర్షపు నీరు భూమిలో ఇంకే వెసలుబాటు లేక, నీటిని నిలువ చేసుకునే చెరువులు, కుంటలు కబ్జాల చెరలో ఉండటమే అని మేధావులు, ప్రజలు పేర్కొంటున్నారు. దశాబ్దాల నుంచి చెరువులను చెరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, సహజ సంపద అయిన చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతున్నా ఏ సర్కారు పట్టించుకోలేదని, పూర్తి ఆధారాలతో కోర్టుల్లో కేసులు వేసినా కబ్జాల పర్వంను అడ్డుకో లేకపోయారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి చెరువులు, జల సిరుల పరిరక్షణ కోసం "హైడ్రా"ను ఏర్పాటుచేయడం, తన, మన, పర బేధాలు లేకుండా కూల్చివేతలు చేస్తుండడం చాలా సంతోషం వేస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. చట్టం ముందు అందరూ సమానమే అన్న భావం ఈ హైడ్రా చర్యలతో కనిపిస్తుందన్నారు. ఈ హైడ్రాకు మరిని అధికారాలు కట్టబెట్టి, చెరువులన్నింటిని కబ్జాల చెర నుంచి విడిపించాల్సిన అవసరం ఉందంటున్నారు. అయితే కేవలం ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లకే ఈ కూల్చి వేతలు పరిమితం కాకుండా ఈ జంట జలాశయాలలోకి వరద నీటిని 70.కిలోమీటర్ల దూరం నుంచి మోసుకు వస్తున్న వాగుల పరిసరాలలో వెలిసిన ఫాంహౌస్‌లు, రీసార్టుల భరతం కూడా పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రీసార్టులు వాగులపైనే అడ్డుకట్ట వేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. హైడ్రా ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

| జలాశయం పేరు | 30ఆగస్టు | 1 సెప్టెంబర్ | పూర్తి నీటి మట్టం | | కొత్తనీరు ఇన్‌ఫ్లో |
|---|---|---|---|---|---|
| గండిపేట | 1780 | 1782.60 | 1790.00 | 2.60 అడుగులు | 6వేల క్యూసెక్కులు |
| హిమాయత్‌సాగర్ | 1755 | 1756.75 | 1763.50 | 1.75అడుగులు | 3వేల క్యూసెక్కులు |

## వరదలతో అప్రమత్తంగా ఉండాలి




**హయత్ నగర్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుమ్మరి కుంటలో భారీగా వరద నీరు చేరి 80 శాతం నిండింది. ఆదివారం చెరువును జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి సందర్శించిన కార్పొరేటర్ కుమ్మరి కుంట అలుగు వద్ద జేసీబీతో చెట్లను తొలగింపచేశారు. తద్వార అలుగునుండి బాతుల చెరువులోకి వరదనీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలతో కాలనీల్లో రోడ్లపై వరద నీరు భారీగా చేరుతుందన్నారు. వరద నీరు వెళ్లేందుకు డ్రైనేజీ మాన్యుహొళ్ళ మూతలు తీసిన చోట ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలంతా జాగ్రత్త వహించాలని..అత్యవసర పనులు వుంటే తప్ప ఇళ్లనుండి బయటకు రావద్దని సూచించారు. కార్యక్రమంలో డీఈఈ దామోదర్, ఏఈ హేమునాయక్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా,అశోక్ ఉక్కుల భారీ వర్షాలని నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిసిపిఎం వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా,అశోక్ ఉక్కుల విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందిస్తున్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులను అప్రమత్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి అవసరమైన సహాయసహకారాలు అందించాలని ఆదేశించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ,నేతలు ,కార్యకర్తలతో మరియు వివిధ సంఘాల నేతలతో కలిసి గ్రామాల్లో సహాయచర్యల్లో పాల్గొనాలని రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపిలకు తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు బయటకి రావొద్దని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలను జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసరం అయితే రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు అందుబాటులో ఉంటారని రాష్ట్ర అధ్యక్షులు డా,అశోక్ ఉక్కుల తెలిపారు.

## వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి**



**సైదాబాద్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డివిజన్ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శాతవాహన నగర్, మైత్రి నగర్, అల్తాఫ్ నగర్, ధర్మపురి కాలనీ, సాయి నగర్, జన ప్రియ, వడ్డెర బస్తి, తపోవన్ కాలనీలలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మ్యాన్ హొల్స్ పై చెత్తాచెదారం నిండితే దానిని వెంటనే మాన్ సూన్ టీం తొలగిస్తున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అధికారులు కూడా కాలనీలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ రెడ్డి, నరేష్, కాలనీ వాసులు శ్రీపతి రావు, రాజు, రవి కుమార్, జగదీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బీజేపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించాలి : శ్రీరాములు అందెల

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు తుల్లా నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి సభ్యత్వ నమోదు 2024 కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీరాములు వారు ఆదివారం మాట్లాడుతూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఒక తిరుగులేని శక్తిగా అవతరించనుందని దీనికి నిదర్శనం మొన్న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికలని అన్నారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త ఈ యొక్క సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లా భావించి పనిచేయాలని, పార్టీని మరింత బలోపేతానికి కృషి చేయాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అతిపెద్ద పార్టీగా అన్ని స్థానాలను ఈ మున్సిపాలిటీలో కైవసం చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సభ్యత్వ నమోదు కన్వీనర్ మరియు యువ మోర్చా అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు నోముల కార్తీక్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ శ్రీలత, సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, పవన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లోని భారతీయులను సురక్షితంగా రప్పించాలి

**వక్కలంక శ్రీనివాసరావు**

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ లో విద్యార్థులు చేసిన ఉద్యమాన్ని పక్కదారి పట్టించి హిందువులను టార్గెట్ చేసి హతమార్చడం లాంటి చర్యలకు పాల్పడిన నేపథ్యంలో బాంగ్లాదేశ్ లో ఉన్న భారతీయులను సురక్షితంగా భారతదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. కొత్తపేటలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లపై జరిగిన ఆందోళనలు హసీనాలేని బంగ్లాదేశ్ లో మరిన్ని సమస్యలు భారతీయులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో 19 వేల మంది భారతీయులు ఉండగా వారిలో కొద్ది మంది మాత్రమే భారత్ కు వచ్చారని అతి క్రూరంగా హిందువులను హతమార్చడం, అత్యాచారాలు చేయడం, దేవాలయాలు ధ్వంసం చేయడం బంగ్లాదేశ్ ఇస్లామిక్ మతోన్మాదుల అరాచకాలపై ఉక్కుపాదం మోపవలసిన అవసరం ఉందని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధం జరిగినప్పుడు ఒక విధంగా ఇస్లామిక్ దేశమైన బంగ్లా దేశంలో భారతీయులపై ఒక విధంగా వ్యవహరించడం సరి అయిన చర్య కాదని తక్షణమే భారతీయులందరిని భారత్ కు తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరం అయితేనే బయటకు రావాలి : సీపీ సుధీర్ బాబు**
**సిపిస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాచకొండ, సైబరాబాద్ సిపిలు సుధీర్ బాబు ఐపిఎస్, అవినాష్ మహంతి**

**నేరేడ్‌మెట్, రాచకొండ కమిషనరేట్,సెప్టెంబర్01 (ప్రభాతవార్త) :**

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో చేపట్టిన సహాయ, పునరావాస కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్.పీ లతో నేడు రాష్ట్ర సచివాలయం నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ డా. జితేందర్ లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్, సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ఐపిఎస్ కలిసి నెరెడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. తదనంతరం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రజలు, వాహన దారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, తీసుకోవలసిన నష్టనివారణ చర్యలు, చేపట్టవలసిన సహాయ పునరావాస కార్యక్రమాల ఏర్పాట్లు, మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసిపిలు మరియు ఇతర అధికారులకు పలు సూచనలు చేశారు. రాచకొండ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సామాన్య ప్రజలు, వాహన దారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కోసం అవసరమైన సంరక్షణా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట్ల ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, రోడ్ల మీద తెరిచి ఉంచిన మ్యాన్ హెూల్స్ పక్కన సూచిక బోర్డులు పెట్టాలని సూచించారు. వర్షం పడే సమయంలో, అవసరం అయితేనే ప్రజలు రోడ్ల మీదకు రావాలని, వీలైనంత వరకు, కార్ల వంటి వాహనాల ఉపయోగానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వేగవంతంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

మలక్ పేట నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చౌని డివిజన్లోని పలు ప్రాంతాలలో 59 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, సలార్ ఏ మిల్లత్ వాటర్ ప్లాంట్ తదితర అభివృద్ధి పనులను స్థానిక చౌని డివిజన్ కార్పొరేటర్ సాలెం షాహిద్ తో కలిసి ఎమ్మెల్యే బలాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో ఇప్పటివరకు కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడం కోసం సాలారే మిల్లత్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే బలాల. బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా మరో రెండు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ పేర్కొనడంతో మాలక్ పేట్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలక్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిహెచ్ఎంసి అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని కోరారు.




## భారీ వర్షాలనే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

**తార్నాక, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని హుస్సేన్ సాగర్ ప్రాంతాల్లో అధికారులతో కలిసి ఆదివారం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పర్యటించారు. హుస్సేన్ సాగర్ క్షేత్ర పరిస్థితిని ఎఫ్ టిఎల్ పరిస్థితిని తెలుసుకున్నారు. అదేవిధంగా హుస్సేన్ సాగర్ గే గేట్ల వద్ద జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో తనిఖీ చేసిన అనంతరం డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో నాలాలు మరియు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నగరంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురువనున్నాయన్నారు. ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు. తార్నాక డివిజన్లో....మూడు రోజులుగా భారీ వర్షం కురుస్తుండటంతో బస్తీలు లోతట్టు ప్రాంతాల పరిస్థితిని అధికారులతో ఆమె అడిగి తెలుసుకున్నారు. లాలాపేట్, చంద్రబాబు నాయుడు నగర్, మాణికేశ్వరి నగర్,తదితర ప్రాంతాల లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిలవకుండా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అడిషనల్ శివకుమార్ నాయుడు, ఈ.ఈ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల భర్తీ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలిపారు. సబ్జెక్టుల వారిగా ఇంగ్లీష్ – 2, కంప్యూటర్ సైన్స్–1, చరిత్ర–1,తెలుగు–1, కామర్స్– 4, మ్యాథమెటిక్స్– 1, స్టాటిస్టిక్స్ – 1 చొప్పున అతిథి అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆయా సబ్జెక్టులలో పీజీలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మరియు ఇతరులకు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పీహెచ్డీ, నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 3 లోపు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపల్ కోరారు. ఇతర వివరాలకు కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం. గుణాకర్‌ని 9848574157 ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

## ఉప్పల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఉప్పల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**



ఉప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీ రాఘ వేంద్రనగర్ కృష్ణాష్టమి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గత మూడు రోజులుగా కాలనీలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీకి ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నేతలు ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, నిరంజన్చారి, ఏమాండ్ల రాంరెడ్డి, కడిగె శేఖర్, వాకర్స్ ప్రతినిధులు శ్రీహరిగౌడ్, ఎం.మోహన్రెడ్డి, నాగిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. శ్రీ అచార్య ప్రభోధానంద యోగీశ్వరుల ఆశీస్సులతో త్రైత సిద్ధాతం వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభోద సేవా సమితి, ఇంధూ జ్ఞాన వేధిక ఆధ్వర్యంలో శ్రీనివాసాచారి తదితరులు పూజలు నిర్వంచారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. సోమవారం భగవద్గీత పఠనంతో వేడుకలు ప్రారంభించి ఊరేగింపు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం భగవద్గీత శ్లోకాలు పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నేరేడ్‌మెట్ గౌడ సంఘం స్మశాన వాటిక అభివృద్ధికి తన వంతు కృషి

**ఎంపీ ఈటల రాజేందర్**



**నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

నేరేడ్ మెట్ గౌడ సంఘం స్మశాన వాటిక అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటానని స్థానిక ఎంపి ఈటెల రాజేందర్ గౌడ సంఘం సభ్యులకు హామీ ఇచ్చారు. ఆదివారం నేరేడ్మెట్ గౌడ్ సంఘం స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ఎంపీ ఈటెల రాజేందర్ ని వారి క్యాంప్ ఆఫీస్ లో కలసి స్మశాన వాటిక అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో జిహెచ్ఎంసి మల్కాజ్‌గిరి, స్మశాన వాటిక అభివృద్ధికి కొరకు నిధులు కేటాయించడం జరిగిందనీ, అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో కొందరు కబ్జాదారులు కాలనీ వాసులుతో కలిసి జిహెచ్ఎంసి అధికారుల పై కోర్టుకు వెళ్లి టెంపరరీ స్టే తీసుకోవడం స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆపేయడం జరిగిందనీ ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించినా ఎంపి మాట్లాడుతూ.. త్వరలోనే స్మశాన వాటిక అభివృద్ధి కొరకు ఎలాంటి చట్టపరమైన ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో గౌడ్ సంఘం స్మశాన వాటిక నాయకులు టి. నరేందర్ గౌడ్, డాక్టర్ నరసింహ గౌడ్, టి పవన్ కుమార్ గౌడ్, ఎం శ్రీకాంత్, జై అభిషేక్ గౌడ్, జి జాంగిర్ గౌడ్, కే శ్రీధర్ గౌడ్, జై లక్ష్మణ్ గౌడ్, జి ప్రవీణ్ గౌడ్, టి సందీప్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అవార్డు సాధించిన హైదరాబాద్ మహిళ

**వనస్థలిపురానికి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

నగరంలో వనస్థలిపురానికి చెందిన ఎంయు బిఎస్ ఫిట్నెస్ జోన్ వ్యవస్థాపక శిక్షకురాలు శ్రీమతి ముబీన ఖాన్‌ను ఉత్తమ కోచ్ అవార్డు వరించింది. దేశరాజధానిలో ఢిల్లీలో సిఇపిఐ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో దేశం నలుమూలలనుండి మహిళా మైండ్ & బాడీ ఫిట్నెస్ శిక్షకులలో ఉత్తమమైన వారిని ఎంచి ఏటేటా ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ ఏడాది నగరానికి చెందిన ముబీన ఖాన్ అత్యుత్తమ శిక్షకురాలుగా ఎంపికై నిర్వాహకుల చేతులమీదుగా అవార్డును అందుకోవడంతో పలువురు ముబీనను అభినందిస్తున్నారు. ముబీన ఖాన్ అవార్డు సాధించడం ఇది 3వసారి మైండ్ అండ్ బాడీ కోచ్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి శరీర కదలికలు, మానసిక దృష్టి మరియు గైడెడ్ రీడింగ్‌లను మిళితం చేసే వ్యాయామాలను కలపడం ద్వారా ఆమె ఖాతాదారులకు ఫలితాలను అందించగలదు. హైదరాబాద్‌కు చెందిన సర్టిఫైడ్ ఎక్సర్‌సైజ్ వెల్‌నెస్ ప్రొఫెషనల్‌గా గుర్తింపు పొందినందుకు ముబీన ఖాన్ ఈ అవార్డును అందుకుంది. ఆమె ఎఫ్ఎస్ఎస్‌సి కౌన్సిల్‌తో 2015లో తన ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభించింది మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ ధృవపత్రాలను కలిగి ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో మరియు సర్టిఫైడ్ మైండ్ బాడీ కోచ్‌గా పని చేయడంలో కూడా ఆమె కీలక పాత్ర పోషించింది. డిప్లొమా ఇన్ న్యూట్రిషనల్, స్పెషలిస్ట్ ఇన్ ఉమెన్ సెల్ మరియు ఫంక్షనల్ ఇన్ స్ట్రెంత్ ట్రైనింగ్ వంటి కొన్ని ప్రత్యేక ప్రభుత్వ ధృవపత్రాలను కూడా ఆమె అందుకుంది.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలి



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

చదువుతో పాటు క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్తమంగా రాణించాలని నాగోల్ జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ పేర్కొన్నారు. నాగోల్ జెడ్పి హెచ్ఎస్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించే వాలీబాల్, కోకో క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను నాగోల్ నోసా ఆధ్వర్యంలో పంపించేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నోస అధ్యక్షుడు కందికంటి ఖన్నా గౌడ్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సురేష్, సిద్ధి రమేష్, సంయుక్త కార్యదర్శి పల్లే లింగంగౌడ్, సభ్యులు జిల్కపల్లి శ్రీనివాస్ రెడ్డి, అనంతుల శ్రీనివాస్ రెడ్డి, నాళ్ళ ఉమామహేశ్వర్ గుప్త, మునిందర్ రెడ్డి, బోడ్డుపల్లి మహేందర్, అజాద్, కిషన్, మెందు వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, జనగాం సహదేవ్, స్వాతి రెడ్డి, కందికంటి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుకు అపూర్వ స్పందన

**కార్పొరేటర్ కక్కిరేణి చేతన**



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం ఆదివారం హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, సభ్యత్వ నమోదు ఉప్పల్ ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ లో చాలా బలంగా ఉందని సభ్యత్వ నమోదు కార్యక్రమం మంచి పండుగ వాతావరణం లో కార్యకర్తలందరూ ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బొమ్మగోని రఘుపతిగౌడ్, గడ్డం సాయికిరణ్ ,వేములకొండ వెంకన్న గౌడ్, జిల్లెల రవీందర్ రెడ్డి, రంగ రవి,దారం వెంకటేష్ గుప్తా, పూజారి సోమయ్య గౌడ్, పెంటవల్లి వెంకన్న, వాసం పాండు, అరవింద్,లక్ష్మణ్, భానోత్ రమేష్ నాయక్, కనావత్ రాజు నాయక్, పుచ్చల అశోక్ ,గడ్డం వెంకట్ సాయి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా వెంకటరెడ్డి, సాదినేని గీత, కొండేరు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : బన్నాల ప్రవీణ్



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

భారీ వర్షాల నేపద్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిలుక నగర్ డివిజన్లోని పలు లోతట్టు కాలనీ లను పర్యటించారు. వరద నీటి నిల్వలు నిలిచిన వీధులలో ఎయిర్ టెక్ వాహనాన్ని పిలిపించి భారీగా నిలిచిపోయిన నీటి నిల్వలను తొలగింపజేశారు అనంతరం డివిజన్లోని బీరప్ప గడ్డ, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ ,రాఘవేంద్ర నగర్ కాలనీ, కుమ్మరి కుంట, మర్రిచెట్టు ప్రాంతం పర్యటించడం జరిగింది. కాలనీ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ నీటి నిల్వలు నిండిపోయి ఉన్న వీధులనుండి నీళ్లు బయటకు వెళ్లకపోతే వెంటనే తనను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వెంటనే మాన్సూన్ సిబ్బందిని, ఏర్టెక్ వెహికల్‌తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కాలనీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి : రామ్ ప్రదీప్



**కుషాయిగూడ, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త) :**

గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ మునిగంటి రాంప్రదీప్ పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ భాగ్యనగర్ ఉత్సవ కమిటీ మీర్పేట్ హెచ్ బి కాలనీ ఫోర్త్ డివిజన్‌లో గణేష్ ఉత్సవ కమిటీ తిరుమల నగర్ కమ్యూనిటీ హాల్లో ఆల్ పార్టీ కమిటీ సభ్యులు మరియు యూత్ నాయకులు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్‌గా ఎం దేవేందర్, కో కన్వీనర్లుగా బి కిషోర్,డి ప్రవీణ్ గౌడ్, మరియు కమిటీ సభ్యులుగా జి గౌరీ కే మహేష్ టి రాఖి టి సుజల్ రాజేష్ కుమార్ డి అజయ్ గౌడు కే సాయి చరణ్ డి జితిన్ టి శ్రావణ్ కుమార్ ఎం సాయి కిరణ్, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోర్త్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, బిజెపి సీనియర్ నాయకులు పూసల బ్రహ్మాచారి, డిఎల్ ప్రసాద్, మునిగంటి రామ్ ప్రదీప్ కే తిమ్మారెడ్డి, తాళ్లపల్లి లింగం, అమర్ బాబు, చంద్రశేఖర్, జంగా బాలరాజు గోపాల్ చారి, ఎస్ బాలరాజు బొట్టు శ్రీను యువజన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.